# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన                                                                                    తేదీ.10.12.2024.

## <u>మైనర్ బాలికను మాయమాటలతో మానభంగం చేసిన కేసులో నిందితునికి 10 సం. కఠినకారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.</u>

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని, మాచవరం పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: 606/2015 u/s 363,376(2)(N) ఐపీసీ, sec 6 r/w 5 (L) of పోక్సో యాక్ట్ కేసులో నిందితుడైన పోతిన నాని @ మహేంద్ర (21సంరాలు) పై నేరం ఋజువైనందున ది.10-12-2024 వ తేదీన విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని గారు నిందితునకు 10 సం.ల కఠినకారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొగల్రాజపురం నందు ఫిర్యాది తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది కుమారుడికి ఇద్దరు కుమార్తెలు, వారిలో పెద్ద కుమార్తె (17 సం) ఒక ప్రవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు, ఈ క్రమంలో ఫిర్యాది కుమార్తె వారి ఇంటి సమీపంలో ఉండే నాని అనే అతనితో తిరుగుతుందని తెలిసి తన ఇంటిలో ఉంచినట్లు, ఈ క్రమంలో ది 19-10-2015 తేదీన రోడ్డు మీదకు వెళ్లిన పాప ఇంటికి రాలేదని చుట్టుపక్కల వెతకాగా లేదని తెలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు. సదరు ఫిర్యాదుపై మాచవరం పోలీస్ వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

దర్యాప్తు అనంతరం సదరు బాలికను గుర్తించి విచారించగా, సదరు బాలికకు వారి ఇంటి సమీపంలో నాని అనే వ్యక్తి పరిచయం అయినట్లు ఈ క్రమంలో నాని తనను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి బందరు బీచ్ కి తీసుకెళ్లి అక్కడ ఒక రిసార్ట్ లో ఇద్దరూ శారీరకంగా కలిసినట్లు, ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలిసి మాచవరం మొగల్రాజపురంలోని బాలిక వాళ్ళ నాన్నమ్మ ఇంటికి తీసుకు వెళ్లినట్లు అక్కడికి నాని వచ్చి మాయమాటలతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి హైదరాబాద్ తీసుకు వెళ్లి, అక్కడ నుండి ముంబయి తీసుకువెళ్లినట్లు అక్కడ సదరు బాలికతో శారీరకంగా కలిసినట్లు చెప్పడంతో మాచవరం పోలీస్ వారు మిస్సింగ్ కేసును క్రైమ్ నెం: 606/2015 u/s 363,376(2)(N) ఐపీసీ, sec 6 r/w 5 (L) of పోక్సో యాక్ట్ గా మార్చి దర్యాప్తు చేయడమైనది.

దర్యాప్తు భాగంగా అప్పటి మాచవరం ఇన్స్పెక్టర్ శ్రీ కే.ఉమామహేశ్వరరావు గారికి రాబడిన సమాచారం మేరకు ది.23.11.2015 తేదిన నిందితుడైన కానూరు, సనత్ నగర్ కు చెందిన పోతిన నానీ @ మహేంద్ర (21 సం)ను అరెస్ట్ చేసి, కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడు పై నేరం ఋజువైనందున ది.10.12.2024వ తేదీన విజయవాడ POCSO Court జడ్జి శ్రీమతి వి. భవాని గారు నిందితునికి 10 సంవత్సరముల కఠినకారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ మరియు సదరు భాధిత బాలికకు జరిమానా నుండి 5,000/- మరియు నాలుగు లక్షల రూపాయలను నష్టపరిహారం వచ్చే విధంగా చూడవలసిందిగా డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆథారిటీ వారిని ఆదేశిస్తు తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీమతి వి. కృష్ణ వేణి గారు సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు గారు, అప్పటి మాచవరం ఇన్స్పెక్టర్ కె. ఉమా మహేశ్వర రావు గారు మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 10 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★